మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :242 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 31-01-2025 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## గద్దర్ వ్యక్తి కాదు.. సమూహ శక్తి.



హైదరాబాద్: గద్దర్ ఒక వ్యక్తి కాదు సమూహశక్తి అని ఆయనను విమర్శిస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డిలు అన్నారు. బుధవారం చిక్కడపల్లి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ సంగ్రామభేరి, వేలాది ప్రజలను మేల్కొల్పిన అంబేద్కర్ వాది, అడవి బిడ్డలు, కార్మిక, కర్షక వర్గాలు, బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడిన గద్దర్ లాంటి మహనీయులకు పద్మ అవార్డు చాలా చిన్నదన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలతో మూఢనమ్మకాలతో దేశాన్ని పాలించాలనిచూస్తున్నారని మండిపడ్డారు. దళితులను, ఆదివాసీలను అణిచివేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే గద్దర్‌కు పద్మ అవార్డు తిరస్కరించారని మండిపడ్డారు. రాజ్యాంగపరిధిలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మ అవార్డులు వీరికివ్వాలని తీర్మానం చేసి కొన్ని పేర్లు కేంద్రానికి పంపిస్తే దళితులను, గద్దర్, గోరటివెంకన్న, అందెశ్రీ, గిరిజనులకై జీవితం ధారబోసిన జయధీర్ తిరుమలరావులకు అవార్డులు తిరస్కరించారన్నారు.

## వారు గుండె దిగులుతో కాలం వెల్లదీస్తున్నారు..

బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న రైతులు కాంగ్రెస్ ఏడాది పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని పథకాల కోసం రైతన్నలు ఎదురుచూపులు చూస్తున్నారని ట్విట్టర్ వేదికగా ఫైర్ అయ్యారు.

దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో రైతన్నలు దగాపడ్డారని, పదేళ్ల కేసీఆర్ పాలనలో వారు వెలుగులు నింపుకున్నారని, కానీ ఏడాది కాంగ్రెస్ పాలనలో అవన్నీ మటుమాయం అవుతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. పాలమూరులో పల్లికి మద్దతు ధరకోసం, వైరాలో మిర్చికి మద్దతు ధర కోసం, బయ్యారంలో కరంటు కోసం, జగిత్యాలలో యూరియా కోసం, భూమిని నమ్ముకుని ప్రపంచానికి బువ్వను అందించే రైతన్నలు నేడు పిడికిలెత్తి నిరసనలు చేస్తున్నరని సంచలన వ్యాఖ్యాలు చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గుండెల నిండా ఆత్మవిశ్వాసంతో వ్యవసాయం చేసిన రైతన్నలు.. నేడు ఏడాది కాంగ్రెస్ పాలనలో గుండె దిగులుతో కాలం వెల్లదీస్తున్నరన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలన.. ఎదురుచూపుల పాలనగా మారిందని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు ఈ కింది పథకాల కోసం ఎదురుచూస్తున్నారని




కేటీఆర్ సోషల్ మీడియాలో ఇలా పోస్ట్ చేశారు..

- **రైతుబంధు కోసం ఎదురుచూపులు**
- **రైతుబీమా కోసం ఎదురు చూపులు**
- **రుణమాఫీ కోసం ఎదురు చూపులు**
- **కరంటు కోసం ఎదురుచూపులు**
- **యూరియా కోసం ఎదురుచూపులు**
- **సాగునీటి కోసం ఎదురుచూపులు**
- **పంటల కొనుగోలు కోసం ఎదురు చూపులు**

'ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ.. జాగో రైతన్న జాగో..జాగో తెలంగాణ జాగో.. 'అంటూ Xవేదికగా కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు.

## ఉస్మానియా ఆస్పత్రికి మహర్దశ.



హైదరాబాద్‌లో పెద్దాస్పత్రి అంటే మొదట గుర్తొచ్చేది ఉస్మానియా హాస్పిటల్. నిజాం కాలంలో దీనిని నిర్మించారు. వందేళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా హాస్పిటల్ బిల్డింగ్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. కొన్ని చోట్ల పెచ్చులూడిపడటం, డాక్టర్లు, స్టాఫ్ నిరసనలకు దిగడం సర్వ సాధారణమైంది. అంతేకాదు ఇరుకు రోడ్లు, సరైన వసతి సదుపాయం లేక రోగులు, సహాయకులు, హాస్పిటల్ స్టాఫ్ ఇబ్బందులు పడుతున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని.. కొత్త ఆస్పత్రి నిర్మాణానికి సిద్ధమైంది తెలంగాణ ప్రభుత్వం. శుక్రవారం సీఎం రేవంత్, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది.వాయిస్: పాత ఉస్మానియా ఆస్పత్రి హెరిటేజ్ బిల్డింగ్ కావడంతో.. దానితో సంబంధం లేకుండా మరోచోట నిర్మించేందుకు సిద్ధమైంది ప్రభుత్వం. మొత్తం 2లో

## టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్, జనవరి 30: తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) తరహాలోనే యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటుకు వేగంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులను సీఎం సూచించారు. యాదగిరిగుట్ట బోర్డు నియామకపు నిబంధనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. తిరుమలలో మాదిరే యాదగిరిగుట్ట ఆలయం సమీపంలో రాజకీయాలకు తావులేకుండా చూడాలని, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా 2లో

## ఏకంగా సచివాలయంలో నకిలీ ఉద్యోగులు హల్‌చల్




తెలంగాణ సచివాలయంలో ఫేక్ ఐడీతో చెలామణి అవుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్‌రావును ఇంటెలిజెన్స్ టీమ్ అదుపులోకి తీసుకుంది. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా చెప్పుకుంటూ సెక్రటేరియట్‌లో హల్చల్ చేస్తున్న భాస్కర్‌రావుపై నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ టీమ్ ఎట్టకేలకు గుట్టురట్టు ఏకంగా సచివాలయంలో నకిలీ ఉద్యోగులు రవి అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు కలిసి ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డారనే దానిపైనా విచారణ చేపట్టారు. ఇతనికి ఎవరెవరు సహకరించారనే దానిపై సైఫాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మైనార్టీ డిపార్ట్‌మెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్‌తోపాటు.. డ్రైవర్ రవి ఫేక్ ఐడీ తయారు చేయడానికి సహకరించినట్టు గుర్తించారు.

## నేటి నుంచి జేఈఈ మెయిన్ ఏప్రిల్ సెషన్ దరఖాస్తులు ప్రారంభం..

హైదరాబాద్, జనవరి 30: జేఈఈ మెయిన్ 2025 తొలి విడత ఆన్‌లైన్ పరీక్షలు నేటితో ముగియనున్నాయి. జనవరి 22వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలు రోజుకు రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో మొత్తం 8 రోజుల పాటు దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో పేపర్ 1 పరీక్షలు బుధవారంతో ముగిశాయి. దాదాపు 14 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. ఇక చివరి పరీక్షను జనవరి 30వ తేదీన బీఆర్క్, బీ ప్లానింగ్ సీట్ల కోసం పేపర్ 2 జరీక్ష జరుగుతుంది. వీటికి సంబంధించి రెస్పాన్స్ షీట్, 'కీ'లను ఫిబ్రవరి 1 లేదా 2వ తేదీన ఎన్‌టీఏ విడుదల చేయనుంది. ఈ పరీక్షలు ముగిశాక 2లో

## ఊబకాయంపై యుద్ధం..



దేశంలో ఊబకాయంతో బాధపడేవారి సంఖ్య పెరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. ఉత్తరాఖండ్‌లో పర్యటించిన ఆయన.. దేశంలో ఊబకాయం సమస్య వేగంగా పెరుగుతోందని.. నమోదైన గణాంకాలే చెబుతున్నాయని చెప్పారు. ఫిట్‌నెస్‌పై ప్రతీ ఒక్కరూ 2లో

## స్కూళ్లలో ఏఐ ఆధారిత డిజిటల్ విద్య!



హైదరాబాద్, జనవరి 30 రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఆధారిత డిజిటల్ విద్యను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తెలిపారు. విద్యార్థుల్లో మరింత మెరుగైన అభ్యాస పద్ధతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడానికి ఎక్‌స్టెప్-ఫౌండేషన్ సేవలు వినియోగించుకోనున్నట్టు పేర్కొన్నారు. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్‌స్టెప్-ఫౌండేషన్‌ను తన నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం సందర్శించినట్టు ప్రకటనలో వెల్లడించారు. ప్రతినిధి బృందంలో ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులు ఉన్నట్టు తెలిపారు. విద్యారంగంలో చేపట్టాల్సిన పలు ఇన్షియేటివ్‌లపై చర్చించినట్టు ఆమె వివరించారు. విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయిన నందన్ నీలేకని ఎక్‌స్టెప్-ఫౌండేషన్‌కు కో-ఫౌండర్‌గా ఉన్నారని పేర్కొన్నారు.

## త్వరలో విద్యాలయాల ఆకస్మిక తనిఖీ: మంత్రి పొన్నం



హైదరాబాద్: రానున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యాపకులు, ఉపాధ్యాయులకు సూచించారు. బంజారాహిల్స్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో బుధవారం పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలపై జిల్లాకు చెందిన అధికారులతో మంత్రి 2లో

# ఉస్మానియా ఆస్పత్రికి మహర్దశ.

26 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్‌లో కొత్త ఉస్మానియా హాస్పిటల్.. లే-అవుట్ సిద్ధం చేసింది ప్రభుత్వం. సర్కార్ ప్రతిపాదించిన లే అవుట్ ప్రకారం.. మొత్తం 8 గేట్లు ఉండబోతున్నాయి. ఇందులో మూడువైపుల నుంచి ఆస్పత్రిలోకి ఎంటర్ అయ్యేలా మూడు గేట్లు ఉంటాయి. ఇవికాకుండా.. సర్వీస్ గేట్, మార్చురీ గేట్, హాస్టల్ గేట్, హాస్టల్%�డ%అకడమిక్ గేట్, అకడమిక్ గేట్ సపరేట్‌గా ఉన్నాయి.

హాస్పిటల్ భవనాల విషయానికి వస్తే.. మొత్తం 8 బ్లాక్‌లు ఉండబోతున్నాయి. 2వేల 500 కోట్లతో 14అంతస్థుల్లో వరల్డ్ క్లాస్ ఫెసిలిటీస్‌తో ఉస్మానియా హాస్పిటల్ నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కొత్త ఉస్మానియా ఆస్పత్రిని 30 డిపార్ట్‌మెంట్లు, 2వేల పడకలతో ఏర్పాటు చేయబోతున్నారు. నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలతో పాటు 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం నిర్మించనున్నారు. జీ౦12గా బాయ్స్ హాస్టల్, ఫ్యాకల్టీ రెసిడెన్సి, గర్ల్స్ హాస్టల్ కూడా.. హాస్పిటల్ ప్రాంగణంలోనే ఉండేలా డిజైన్ చేశారు.

# నేటించి జేఈఈ మెయిన్ ఏప్రిల్ సెషన్ దరఖాస్తులు ప్రారంభం..

జేఈఈ మెయిన్ 2025 మలి విడత పరీక్షలకు జనవరి 31 (శుక్రవారం) నుంచి అంటే రేపట్నుంచి దరఖాస్తు ప్రక్రియ మొదలు కానుంది. విద్యార్థులు ఫిబ్రవరి 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్షలు ఏప్రిల్ 1 నుంచి 8 వరకు ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటన విడుదల చేసింది.బుధవారం నిర్వహించిన జేఈఈ మెయిన్ మొదటి షిఫ్ట్ పరీక్ష కాస్త సులువుగా ఉన్నట్లు విద్యార్థులు తెలిపారు. ఫిజిక్స్‌లో గడిచిన నాలుగు రోజుల్లో నిర్వహించిన పరీక్షల్లో అడిగిన ప్రశ్నలే ఎక్కువగా వచ్చినట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ సబ్జెక్ట్‌లో ఎక్కువ ప్రశ్నలు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం సిలబస్ నుంచే వచ్చాయి. ఇక మ్యాథమెటిక్స్ కాస్త క్లిష్టతతో ఉందని, కెమిస్ట్రీ విభాగం సులభంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. ఇక రెండో షిఫ్ట్‌లో ఫిజిక్స్ క్లిష్టంగా న్యూమరికల్ ఆధారిత ప్రశ్నలు వచ్చాయని, మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీలో డైరెక్ట్ ప్రశ్నలు అడిగినట్లు విద్యార్థులు చెప్పారు. మొత్తం పది షిఫ్ట్‌లలో 25, 29 తేదీల్లో షిఫ్ట్ 1 పేపర్లు, 28వ తేదీ షిఫ్ట్ 2 పేపర్లు కఠినంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.

జేఈఈ మెయిన్ రెండు విడతల్లో వచ్చిన ఉత్తమ స్కోర్ ఆధారంగా తుది ర్యాంకులు కేటాయిస్తారు. జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించిన తొలి 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అనుమతిస్తారు. మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఉంటుంది. జేఈఈ మెయిన్ ర్యాంకులతో ఎన్‌ఐటీలు, అడ్వాన్స్‌డ్ ర్యాంకులతో ఐఐటీల్లో సీట్లు పొందొచ్చు. కాగా జేఈఈ మెయిన్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న 31 ఎన్‌ఐటీల్లో బీఈ, బీటెక్ కోర్సుల్లో, జేఈఈ అడ్వాన్స్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా మొత్తం 23 ఐఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో సీట్లు కేటాయిస్తారు.

# ఏకంగా సచివాలయంలో నకిలీ ఉద్యోగులు హల్‌చల్

రవి అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు కలసి ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డారనే దానిపైనా విచారణ చేపట్టారు. ఇతనికి ఎవరెవరు సహకరించారనే దానిపై సైఫాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మైనార్టీ డిపార్ట్‌మెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్‌తోపాటు.. డ్రైవర్ రవి ఫేక్ ఐడీ తయారు చేయడానికి సహకరించినట్టు గుర్తించారు.

## నేడు విద్యుత్ సరఫరా కి అంతరాయం

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 30 )** నేడు మండల పరిధిలోని ఫణిగిరి 33/11కె వి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫణిగిరి,ఈటూరు, మామిడిపల్లి,అనంతారం మాలిపురం మరియు ఇండస్ట్రీస్ కు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ ఈ మహేంద్ర నాథ్ తెలిపారు. సబ్ స్టేషన్ నందు అత్యవసర మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా కి అంతరాయం ఏర్పడుతుందని కావున వినియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

## పరువు హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 30)**
సూర్యాపేట జిల్లా కేంద్రంలో పరువు హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకున్నప్పుడు మాత్రమే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. కులగజ్జి తో ఉన్న ఇలాంటి వ్యక్తుల్ని నేటి సమాజం నుండి వెలివేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దున్నపోతుల చంద్రశేఖర్ చిప్పలపల్లి యాదగిరి లింగస్వామి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం

జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.యాదగిరిగుట్ట ఆలయం ఆధ్యాత్మిక పవిత్రతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. తిరుమల మాదిరిగా ఆలయ నిర్వహణలో రాజకీయ ప్రభావం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆలయ ధార్మిక వాతావరణాన్ని పరిరక్షించేందుకు, ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధర్మకర్తల మండలి నియామకంతో పాటు ఆలయం తరఫున చేపట్టాల్సిన పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలపై ముసాయిదాలో పేర్కొన్న నిబంధనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్పులు సూచించారు. ఈ మార్పులు భక్తులకు మతపరమైన సేవలను అందించడం, ఆలయ పాలన, నిర్వహణను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఊబకాయంపై యుద్ధం..

దృష్టిసారించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఊబకాయంతో మధుమేహం, గుండె జబ్బులు వంటి వ్యాధుల ప్రమాదం పొంచి ఉందన్నారు. 'ఫిట్ ఇండియా' ఉద్యమం ద్వారా దేశంలోని నేటి యువత ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన పెంపొందించుకుంటున్నారని.. అది తనను ఎంతగానో సంతృప్తినిస్తోందని ప్రధానమంత్రి తెలిపారు.శారీరక శ్రమ, క్రమశిక్షణ, సమతుల్య జీవితం అనేవి మనిషి జీవితంలో ఎంత ముఖ్యమైనవో.. ఈ జాతీయ క్రీడలు మనకు నేర్పిస్తాయన్నారు. సరైన వ్యాయామం, పౌష్టికాహారంపై దేశ ప్రజలు కచ్చితంగా దృష్టిపెట్టాలి. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం కోసం కేటాయించాలి. అలాగే సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం కూడా ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. అలాగే మనం తీసుకునే ఆహారంలో చెడు కొలెస్ట్రాల్, నూనె కంటెంట్ తక్కువ ఉండేలా చూసుకోవాలని ప్రధాని అన్నారు. ప్రతీ నెలా రెండు లీటర్ల వంట నూనెను వాడుతున్నట్లయితే.. అందులో 10 శాతం మేరకు తగ్గించండి.. తద్వారా ఊబకాయాన్ని నివారించే మార్గాన్ని మీరే కనుగొనవచ్చు. ఇలాంటి చిన్నా చితకా హోం రెమిడీస్ ద్వారా మీ శరీరంలో పెద్ద మార్పును తీసుకురావచ్చు. ఆరోగ్యకరమైన శరీరం మాత్రమే ఆరోగ్యకరమైన మనస్సును, ఆరోగ్యకరమైన దేశాన్ని సృష్టించగలదు. రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాలలు, కార్యాలయాలు, రాజకీయ నాయకులు దీని గురించి అవగాహన కల్పించాలి. సరైన పోషకాహారం గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. మనమందరం కలిసికట్టుగా 'ఫిట్ ఇండియా'ని నిర్మిద్దామంటూ ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.

# త్వరలో విద్యాలయాల ఆకస్మిక తనిఖీ: మంత్రి పొన్నం

సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యాచరణ రూపొందించుకుని వందశాతం ఉత్తీర్ణతను నమోదు చేసేందుకు పాటుపడాలని ఆదేశించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను ఆగస్టు 15న సన్మానిస్తామన్నారు. త్వరలో పాఠశాలలు, కళాశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెప్పారు. వచ్చే జూన్‌లో విద్యాపరమైన అంశాలపై సమావేశం ఏర్పాటు చేయాలని డీఈఓను మంత్రి ఆదేశించారు. అనంతరం గతేడాది పదోతరగతి, ఇంటర్ ఫలితాలపై మంత్రి సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీఆర్ఓ వెంకటాచారి, డీఈఓ రోహిణి, డీఐఈఓ వడ్డెన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులు కోటాజీ, ఆశన్న, ఇలియాస్ అహ్మద్, కాలేజీ ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు

# రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అనవసరపు ఆరోపణలు

## బడుగు వర్గాల యువకుడు రాజకీయాల్లో ఉండకూడదా!

## నిరాదరమైన ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు ఉంటాయి

## కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు

**బోడుప్పల్ ( నమస్తే హైదరాబాద్ ):** నిరుపేద కుటుంబంలో పుట్టి కుటుంబ సభ్యుల మద్దతుతో రాజకీయాల్లోకి వచ్చి ఆటు రాజకీయాల్లో ఇటు వ్యాపారంలో ఎదుగుతున్న తనపై కొందరు వ్యక్తులు నిరాదరామైన ఆరోపణలు చేస్తూ తనతో పాటు, తన కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేస్తూ తనను ఇబ్బందుల పాల్జేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు ఆరోపించారు గురువారం నాడు దేవేందర్ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ.. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ లోని రిక్షపుల్లర్ కాలనీలో తన తండ్రి రిక్ష కార్మికుడిగా,నా తల్లి పలు ఇండ్లలో పని చేసి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని నేను చదువు పూర్తి కాగానే ప్రయివేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల సహకారంతో చిన్నపాటి వ్యాపారం మొదలు పెట్టి ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. అయితే 2020 సంవత్సరంలో వచ్చిన కార్పొరేషన్ ఎన్నికలలో తనను పోటీ చేయకుండా అడ్డుకున్నారని అయిన పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి గెలిపించానని అన్నారు.అప్పటి నుండే తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి తనపై తప్పుడు కేసులు పెట్టించి తనను ఇబ్బందుల పాల్జేశారనీ వాపోయాడు. నేను ఉన్న లేకున్నా మా కాలనీలో జరిగే ప్రతి అంశాన్ని తనపైరుద్ది లేని పోని ఆరోపణలు చేస్తూ తనను తన కుటుంబాన్ని




అప్రతిష్టకు గురి చేస్తున్నారని అన్నారు.తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొంతమంది బోడుప్పల్ పెద్దమనుషులు నోరు తెరిస్తే బతుకువచ్చినోళ్ళు అని మా ఇండ్ల దగ్గరికి వచ్చి దాడులు చేస్తున్నారు.బూతులు తిడుతున్నారు. అంటే బ్రతికి వచ్చిన వాళ్ళు రాజకీయం చేయొద్దా నా యువసేన మిత్రులపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది చేస్తున్నారనీ రాబోయే ఎన్నికల్లో నా భవిష్యత్తు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారనీ ఇక్కడ ఎ గొడవ జరిగిన కొంతమంది నా పేరుతో మీడియా ముందల నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ ఇక్కడ గొడవలు జరగడానికి కారణం బోడుప్పల్ కొంతమంది పెద్ద మనుషులు సృష్టిస్తున్నారనీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు దేవేందర్ నగర్ కాలనీ అధ్యక్షులు దుప్పల్లి భగవంతు, మాల్ద కృష్ణ, జోగు సుధాకర్, మొగిలిపాక శంకర్, కాటం స్వామి, బైరు మధు, కర్ర బీరప్ప, స్థానిక శశి కుమార్, మురళి గౌడ్, ఏనుగు శ్రీశైలం, జన్న ధర్మయ్య, నకిర్త సోమేశ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంను కలిసిన మండల కాంగ్రెస్ యూత్ నాయకులు




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంను మాసం పెల్లి గెస్ట్ హౌస్ లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మొగుళ్ళ హరీష్. కంకటి సమ్మి. బాష్పాక కుమార్. ఎస్సీ సెల్ మండల కార్యదర్శి మాసంపల్లి సాత్విక్. జనగాం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు, పాల్గొన్నారు,

# ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన లక్ష్మాపురం గ్రామస్తులు

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 30)** నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు చిత్రపటానికి లక్ష్మాపురం గ్రామస్తులు పాలభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు పథకాల అమలులో భాగంగా నాగారం మండలం నుండి లక్ష్మాపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నందుకు నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువస్తుందని అందులో భాగంగా నాగారం మండలం నుండి లక్ష్మాపురం గ్రామాన్ని ఎంచుకోవడం సంతోషకరమని అన్నారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు,రైతు భరోసా వంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని అన్నారు. ప్రతి పేద బిడ్డ సొంత ఇంటి కలను సాకారం చేస్తూ నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మందుల సామేల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి పేద బిడ్డకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు దిగులు పడాల్సిన అవసరం లేదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పది సంవత్సరాలు ప్రజలు



భయభ్రాంతులతో బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్న తరుణంలో అణచివేతను అక్రమ దందాలను, ఇసుక మాఫియాను, రియల్ ఎస్టేట్ కబ్జాలను,పరిపాలించే వారి గుట్టును విప్పి, పాలకులను ఎదిరించి ప్రజలకు తెలియపరచిన మహోన్నతమైన వ్యక్తి మందుల సామెల్ అని గ్రామానికి వచ్చిన నాలుగు అభివృద్ధి ఫలాలు అందరు అందుకోవాలని, లక్ష్మాపురం గ్రామాన్ని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలకతీతంగా అత్యధిక మెజారిటితో సర్పంచ్ ని గెలిపించి ఎమ్మెల్యే కి గిఫ్ట్ గా ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం, పసుపులేటి వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకుబ్ వలి, నాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంది శ్రీను,మాజీ ఎం పి టి సి మంజుల, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గండెల ఉపేందర్, మాజీ వార్డ్ మెంబర్లు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఎన్ఎస్యుఐ గ్రామ శాఖ నాయకులు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**ధర్మసాగర్ జనవరి 30 నమస్తే హైదరాబాద్**

ధర్మసాగర్: తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు గడుస్తున్నా ఎన్నికల ముందు చెప్పినట్లుగా 6 గ్యారంటీలు అలవిగాని ఫోర్ ట్వంటీ హామీలు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కారణంగా ధర్మసాగర్ మండల కేంద్ర గ్రామసచివాలయప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన ఏనుగుల రాకేష్ రెడ్డి

ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వరికల రతన్ ,గ్రామ యూత్ అధ్యక్షుడు పైండ్ల అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాంగిర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ చేసిన పోరాటం ప్రపంచమంతటిని ఆకర్షించింది. జాతి సమగ్రతను ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమైనది 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఘనత గాంధీజీ ది చిన్న పరిశ్రమలు స్వయం సమృద్ధి సాధించడానికి మూలలుగా గాంధీజీ భావించాడు మహాత్మా గాంధీ ప్రతిపాదించిన చిన్న మధ్య తరహా కుటీర పరిశ్రమలు భారతదేశ అభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రతి పాదించాడు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

# శేరిలింగంపల్లి అభివృద్ధి కి నిధులు కేటాయించాలి......వి. జగదీశ్వర్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ శేరిలింగంపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై ప్రణాళికతో ముందుకు సాగుతుందని శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ సంవత్సరపు జిహెచ్ఎంసి నిధులను అన్ని శాఖల సమన్వయంతో పనులు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకి జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . గురువారం ప్రవేశపెట్టిన గ్రేటర్ హైదరాబాద్ బడ్జెట్ సమావేశంలో నిధుల కేటాయింపుపై ప్రతి అంశంపై క్లుప్తంగా మాట్లాడి శేరిలింగంపల్లి అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని నగర మేయర్ వి. జగదీశ్వర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి, సీసీ రోడ్డు, ఇతర మౌళిక వసతుల సమస్యలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన స్థలంలో ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోతుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నాలాల అభివృద్ధి పనులు చేపట్టాలని, దళారులు,టౌన్ ప్లానింగ్ సిబంది ప్రజలను ఎంతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆర్పీ, సమైక్య మహిళ గ్రూప్ అభివృద్ధి కొరకు రూ. 17 కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. రోడ్లు, బ్రిడ్జి, సీ.ఆర్.ఎం.పి, ఫూట్ ఓవర్ బ్రిడ్జి నిధులు మంజూరు చేయాలని, నూతన స్ట్రీట్ లైట్లు ఏర్పాటు సంతోషకరమని, మరిన్ని స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, వాటి మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్కులను అభివృద్ధి చేయాలని, కేటాయించిన నిధులు సక్రమంగా అమలు చేసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అనేక పార్కులను అభివృద్ధి చేసి వాటి పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అనేక డివిజన్ కాలనీలలో ప్రజలు నూతన పోల్స్, స్ట్రీట్ లైట్లు, కేబుల్ నిర్మించాలని అడుగుతున్నారని, వెంటనే ఆ పనులు చేపట్టేలా చూడాలని, అధికారులు మాత్రం పోల్ ఉంటే లైట్లు లేవని, లైట్లు ఉంటే కేబుల్ లేదు అని చెప్పడం జరుగుతుందని, కనుక నిధులు సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో టాక్స్ అస్సెస్మెంట్ చేయడం ద్వారా జి.హెచ్.ఎం.సి కి నిధులు సమకూర్చుకునే అవకాశం ఉంటుందని, తద్వారా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, అయ్యప్ప సొసైటీ, సర్వే నెంబర్ 80, పాపి రెడ్డి కాలనీ ఇలా అనేక కాలనీ, బస్తి ప్రజలు అక్కడ నివాసం ఉండే ప్రజలకు మేలు చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని చర్యలు అధికారులు చేపట్టాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**దేవర్పుల (నమస్తే హైదరాబాద్)** :మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలమేరకు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన హామీలు రైతుబంధు 15000/- రెండు లక్షల రుణమాఫీ,కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలు,తులం బంగారం,వృద్ధులకు 2000/-నుండి 4000/-వికలాంగులకు 3000/-నుండి 6000/-విద్యార్థినిలకు ఉచిత స్కూటీల హామీలు నెరవేర్చి వారికి కనువిప్పు కలగాలని దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశంగౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు బస్వ వెంకన్న,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి,కుతాటి నరసింహ,మండల నాయకులు ఎండి కాసిం,పాము మోహన్,తాటిపల్లి మహేష్,గేమా నాయక్,రుద్రోజ్ వీరాచారి,మేకల సంపత్,పైండ్ల రవి,బస్వ రమేష్,యాకూబ్ పాషా,మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్,మండల యూత్ ఉపాధ్యక్షుడు యాకుబ్ పాషా,నాయకులు దేవా నాయక్,కాముని సత్తయ్య, గుంటి కొమురయ్య,వరికల శివాజీ,తొడల కొమురయ్య,తునికి అబ్బయ్య, కూరాకుల కుమార్,బస్వ యాకన్న,కూరాకుల అంజి,యూత్ నాయకులు తోలుపునూరి గోవర్ధన్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# జాతిపితకు ఘనంగా నివాళులు....

**నమస్తే హైదరాబాద్ శేరిలింగంపల్లి :** మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ , ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, కోదండరాం, ప్రభాకర్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, దానం నాగేందర్, గణేష్,పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా మార్గంలో నడిచి, సత్యాన్ని ఆయుధంగా మార్చి దేశానికి



స్వాతంత్ర్యం అందించిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆయనకు తన హృదయపూర్వక నివాళులు తెలియచేస్తున్నాను అని అన్నారు. అహింస ఆయుధంగా, సత్యం, ధర్మం, సైన్యంగా స్వాతంత్ర పోరాటానికి దిక్సూచి మహాత్ముడు అని అన్నారు

నమస్తే హైదరాబాద్ శుక్రవారం, జనవరి 31-2025

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**ధర్మాసాగర్ జనవరి 30 నమస్తే హైదరాబాద్**
ధర్మసాగర్ మండలంలోని కాశ గూడెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించనైనది ఈ శిబిరాన్ని పెద్దపెండ్యాల పశు వైద్యాధికారి డా..బి.ప్రియాంక హాజరై శిబిరాన్ని ప్రారభించారు . ఈ శిబిరంలో పెద్దపెండ్యాల పశువైద్యాధికారి డా.. బి . ప్రియాంక పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించినారు .ఈ శిబిరంలో 59పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితముగా మందులు పంపిణీ చేయనైనధి. 23దూడ లకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్ వైజర్ వై.రాజేశ్వర్ రావు గోపాలమిత్రలు కే.కొమురయ్య , జీ.రజాక్, ఎన్.సందీప్,మరియు పశువైద్య సిబ్బంది శ్రీనివాస్ గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు.

## వేయి గొంతులు లక్ష డప్పులు లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా తడకమళ్ళ నాగమల్లయ్య ఎన్నిక

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 30 )**
వేయి గొంతులు లక్ష డప్పులు లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా తడకమళ్ళ నాగమల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో వెయ్యి గొంతులు లక్ష డప్పులు తుంగతుర్తి నియోజకవర్గ కళా మండలి అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా తడకమల్ల నాగమల్లయ్య,ఉపాధ్యక్షులు చిప్పలపల్లి సత్యనారాయణ,
ప్రధాన కార్యదర్శి సుంకరి లింగయ్య, కార్యదర్శి చిప్పలపల్లి శ్రీను, కోశాధికారి మల్లెపాక యాకయ్య, సంయుక్త కార్యదర్శి కుంటపల్లి హరికృష్ణ,గౌరవ అధ్యక్షులుగా కుంటపల్లి సుధాకర్, మల్లెపాక వెంకటయ్య %వా/రా% సోమయ్య, చిప్పలపల్లి సైదులు %వా/రా% పీరయ్య, మల్లెపాక సోమయ్య %వా/రా% వీరమల్లు, మల్లెపాక సైదులు %వా/రా% నర్సయ్య,మల్లెపాక సైదులు %వా/రా% అడివయ్య,లను కార్యవర్గ సభ్యులుగా చిప్పలపల్లి అయోధ్య,
మల్లెపాక ఎలేందర్,కుంటపల్లి వంశీ,మల్లెపాక గిరి,చిప్పలపల్లి ఎలేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా కళామండలి అధ్యక్షులు ఎర్ర అనుదీప్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఫిబ్రవరి 7న తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పులు మహాసభకు ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకనేసుకొని తరలిరావాలని పిలుపునిచ్చారు. కమిటీ అధ్యక్షులు తడకమల నాగమల్లు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి సుంకర లింగయ్య వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం పై తను రాసిన కొత్త పాటను పాడి అందరినీ ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం కళామండలి ట్రాన్స్ జెండర్ అధ్యక్షులు చిప్పలపల్లి నిహారిక మాదిగ, నాగారం మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, లక్ష్మాపురం గ్రామ ఎంఆర్పిఎస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 420 హామీలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం..!

### మహాత్మా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించు ... 420 హామీలను వెంటనే నెరవేర్చాలని పీర్జాదిగూడ బీఆర్ఎస్ శ్రేణుల నిరసన...

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** ఓ మహాత్మ కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నగర పరిధిలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికి 420 రోజులు అయిన సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారెంటీలు, 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,నిర్మల,ప్రభు,ఆంజనేయులు,బాలరాజు,యాసారం శ్రీనివాస్,కర్రె కుమార్,వెంకన్న,శంకర్, కిరణ్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు





## రైల్వే డిఆర్ఎం ను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజీపేట జనవరి 30 నమస్తే హైదరాబాద్**
హనుమకొండ జిల్లా: కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. విస్తృతమైన రైల్వే కనెక్షన్‌లలో కీలకమైన జంక్షన్ కాజీపేట అన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రయాణికులు రైలు ప్రయాణాల తర్వాత వారి గ్రామాలకు చేరుకోవడానికి %=ఒజ% బస్సులపై ఆధారపడతారని, ఇక్కడ నూతన బస్టాండ్ ఏర్పాటు చేస్తే వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు చిన్న తరహా పరిశ్రమల వారి రోజువారీ ప్రయాణానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసారు. ఇటీవల %ూాణ=వీ%, జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు మరియు %=ఒజ% రీజనల్ మేనేజర్‌తో కలిసి కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో ఖాళీగా ఉన్న రైల్వే భూమిని గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ నిర్మించాలని ప్రజలు కోరుతున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు . కాజీపేట బస్టాండ్ నిర్మాణానికి కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 1ఎకార రైల్వే భూమిని %ఖూ=ఒజ% కి కేటాయించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ రైల్వే బోర్డుకి ప్రతిపాదనలను పంపుతున్నామని తెలిపారు.

## సినిమా ఇండస్ట్రీకి పండుగగా ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్: హరీష్‌రావు

**హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్) :** సౌమిత్ మీడియా, మొర్దు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమం సినిమా పరిశ్రమకు నిజమైన పండుగ అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. ఆయన తన నివాసంలో ఈ ప్రెస్టీజియస్ ఈవెంట్‌కు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, "సినిమా ఇండస్ట్రీలో విశేష ప్రతిభను ప్రదర్శిస్తున్న కళాకారులను గుర్తించి, వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి కృషికి గౌరవ సూచకంగా అవార్డులు అందజేయడం నిజంగా అభినందనీయం. ఇలాంటి మహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సౌమిత్ మీడియా అధినేత డాక్టర్ వంశీకృష్ణ, మొర్దు స్వచ్ఛంద సంస్థ అధినేత శ్రీనివాస్‌లకు నా హృదయపూర్వక అభినందనలు. కళాకారుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి శ్రమను అంగీకరిస్తూ నిర్వహించే ఈ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం సినీ ప్రియులకు, కళాకారులకు ఒక విశిష్టమైన వేదికగా నిలుస్తుంది" అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీజీ 24 టీవీ అధినేత మహమ్మద్ యాసిఫ్ పాషా, వైబ్ మీడియా అధినేత శ్రీధర్ యాలాల, , నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రిక



ఎడిటర్ గొడిశాల సోమన్న, విజయచిత్ర ఎడిటర్ విజయ్, ఈవెంట్ బ్రాండ్ అంబాసిడర్ మీను సింగ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.
ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉత్తమ సినిమాలకు ప్రాముఖ్యతనిచ్చేలా, సినీ పరిశ్రమలో ఉన్న అద్భుతమైన టాలెంట్‌ను గుర్తించేందుకు ఒక ప్రత్యేకమైన వేదిక అందుబాటులోకి రావడం అభినందనీయమని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భారతీయ సినీ పరిశ్రమ మాత్రమే కాక, అంతర్జాతీయంగా కూడా సినీ కళాకారులను, దర్శక నిర్మాతలను ఆకర్షించేలా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి విశిష్టమైన సినీ వేడుకలు మరింత మంది ప్రతిభావంతులైన కళాకారులకు స్ఫూర్తినిస్తాయని, వారి కృషికి గుర్తింపు కల్పించేందుకు మరిన్ని అవకాశాలను కల్పిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 31-01-25 (4).pmd 4 1/31/2025, 5:49 AM